
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 2 జులై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-నెల్లూరు: నగర పరిధిలోని వెంకటేశ్వరపురం, బోడిగాడి తోట నూతన సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు ఏపి విద్యుత్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వారు చర్చించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసుకొని సంస్థ ద్వారా నేరుగా జీతాలు అందించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, తమ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎంఎల్ఎ సిఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బొజ్జ సుమన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పునుబల్లి కృష్ణ నగర ప్రధాన కార్యదర్శి షేక్ అలీఫ్, రూరల్ డివిజన్ నాయకులు నవీన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి మౌలా, అశోక్, శ్రీనివాసులు, మనోజ్, మహేంద్ర, ప్రవీణ్ నగర డివిజన్ నాయకులు ఇమ్రాన్, రఫీ, సురేంద్ర ఉన్నారు.

టిడిపి అభ్యర్థులకు గ్రీన్ సిగ్నల్..!

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో అడుగుపెట్టినప్పటి నుంచి టిడిపి నేతల్లో జోష్ పెరిగింది. వైసిపికి దూరమైన ముగ్గురు ఎంఎల్ఎల టిడిపిలో చేరారు.అనేక మంది పాదయాత్రలో కలిసి వస్తున్నారు. మరికొందరు నేతలు టిడిపి వైపు వస్తారని ప్రచారం సాగుతోంది. 2024 ఎన్నికలకు శాసనసభ్యులను లోకేష్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఐదుగురు అభ్యర్థులు ఖరారైనట్లు తెలుస్తోంది. మిగిలిన చోట్ల పోటీ ఉండడంతో అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయం తీసు కోవాల్సి ఉందని తెలుస్తోంది. బలమైన అభ్యర్థులు రంగంలోకి దిగుతుండడంతో పోటీ రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి..

-ఐదుగురికి అవకాశాలు
-లోకేష్ రాకతో మారిన రాజకీయ ముఖచిత్రం
-జోరుమీద టిడిపి నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

లోకేష్ పాదయాత్ర టిడిపి నేతల్లో ఉన్న విభేధాలను తుడిచిపెడుతోంది. ఇప్పటి వరకు ముసుగులో గుద్దులాటగా ఉన్న నేతలు ఇప్పుడు అంతా ఒక్కటేనని ప్రకటిస్తున్నారు. గత నెల 13న లోకేష్ జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రవేశించింది. . వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామానారాయణరెడ్డి లోకేష్ పాదయాత్రకు నాయకత్వం వహించారు. అంతా తానై ఆత్మకూరు, వెంకటగిరిలో పాదయాత్ర విజయవంతానికి పనిచేశారు. వెంకటగిరిలో మాజీ ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణతో కలిసి పనిచేశారు. సూళ్లూరుపేటలోనూ, గూడూరు లోనూ పాదయాత్ర సాగింది. అధికారం కోల్పోయాక మౌనంగా ఉన్ననేతలంతా లోకేష్ పాదయాత్రలో కనిపించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గంగాప్రసాద్, గూడూరు నియోజవర్గమంతా పాశం సునీల్‌కుమార్‌తో కలిసి పనిచేశారు. కోటలో జరిగిన సభ ఘన విజయం సాధించింది. సర్వేపల్లి పూర్తిచేసుకొని నెల్లూరు రూరల్ నియోజవర్గంలో నేడు ప్రవేశిస్తుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అబ్దుల్ అజీజ్ స్థానాన్ని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అప్పగించారు. నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్‌గా ఉన్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని పక్కన పెట్టి మాజీ మంత్రి పి.నారాయణకు నెల్లూరు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. బలమైన అభ్యర్థులు కావడంతో వారివైపే పార్టీ నేతలు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఆత్మకూరు నుంచి వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి, గూడూరు పాశం సునీల్‌కుమార్, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు సిటి పి.నారాయణ పేర్లు దాదాపు ఖరారైనట్లు ప్రచారం సాగుతోంది. అందుకు అనుగుణంగా నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వీరే నారా లోకేష్ పాదయాత్ర బాధ్యతలు నిర్వహిస్తున్నారు.మిగిలిన చోట్ల కాస్త పోటీ ఉండడంతో అచీతూచీ అడుగులేస్తుంది. వెంకటగిరి నుంచి కె.రామకృష్ణకు మస్తాన్ పోటీ పడుతున్నారని తెలుస్తోంది. కోవూరులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేరు ఉన్నప్పటికీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి పోటీ ఇవ్వలేరని ప్రచారం సాగుతోంది. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లేదా కొత్త అభ్యర్థి వస్తారని అంటున్నారు. ఉదయగిరిలో అభ్యర్థులకు గట్టి పోటీ నెలకొంది. మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, కాకర్ల సురేష్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఏం జరుగుతుందో చూడాలి. కావలి నియోజకవర్గం నుంచి ఎవరు పోటీలో ఉంటారనే విషయంపై అసక్తినెలకొంది. టిడిపి, జనసేన పొత్తులుంటే ఇక్కడ నుంచి జనసేన టికెట్ అడుగుతుందని చెబుతున్నారు. ఇప్పటికే ప్రముఖ వ్యాపారవేత్త కావ్యకృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్, చంద్రబాబు నాయు డును కలిశారు.. జనసేనకు అవకాశం ఇస్తే గిలాక నరేంద్రయాదవ్ పేరు వినిపిస్తుంది. ఎవరికి అవకాశం దక్కుతోందో తెలియదు. సూళ్లూరు పేటలో మాజీ ఎంఎల్ఎలు పరసా రత్నం, నెలవల సుబ్రమణ్యం, పనబాక కృష్ణయ్య పేర్లు ఉన్నాయి. లోకేష్ యాత్ర ముగిసే సరికి మరికొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల విషయం కొలిక్కి అవకాశం కనిపిస్తోంది. నెల్లూరు జిల్లాలో సాగుతోన్న రాజకీయ పరిణామాలతో టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది.



ఆనం రామనారాయణరెడ్డి



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



పి నారాయణ



పాశం సునీల్‌కుమార్



ముత్తుకూరు సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

యువగళం జోరు..హుషార్..!

-ముత్తుకూరులో భారీ బహిరంగ సభ

-అక్రమాలు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను-నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సర్వేపల్లి నియోజకవర్గంలో యువగళం జోరుగా, హుషార్‌గా సాగింది. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో శనివారం జరిగిన సభలో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా కనిపించారు. కుమ్మరమిట్ట గ్రామస్తులు యువత కలిసి వినితిపత్రం సమర్పించారు. గోపాలపురంలో స్థానికులతో, ముత్తుకూరులో మత్స్యకారులతో, మల్లూరు, కప్పలదొరువు స్థానికులతో, తాళ్లపూడి, బ్రహ్మదేవి, పిడతాపోలూరు, జంగాల కండ్రిగ, రంగాచార్యుల కండ్రిగ, వరిగొండ, గుమ్మలపాళెం, మీదుగా కాకుపల్లి వరకు సాగింది. అడుగడుగునా లోకేష్‌ను కలవడానికి యువత, మహిళలు, పిల్లలు పోటీ పడ్డారు. అందరినీ కలుస్తూ, ముందుకు సాగారు. ప్రజా సమస్యలను తాము అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని తెలిపారు.తొలుత ముత్తుకూరులో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ వైసిపి నేతలపై నిప్పులు చెరిగారు. మా తాత , మా నాన్న అంత మంచి పేరు వస్తుందో రాదో నాకు తెలియదుకాని, వారికి చెడ్డ పేరు మాత్రం తీసుకురానన్నారు. నా పై అనేక ఆరోపణలు చేశారని, ఒక్కటీ నిరూపించలేకపోయారన్నారు. అనంతరం కాకుపల్లి వరకు పాదయాత్ర సాగింది. అడుగడుగునా నీరాజనం పట్టారు..విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడన్నారు. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక, పెళ్లి కానుక, చంద్రన్న బీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 6 లక్షల పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్ కట్ చేసిన కటింగ్ మాస్టర్ జగన్ అన్నారు. లోకేష్ వెంట మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంఎల్ఎలు కురుగుండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, నెలవల సుబ్రమణ్యం, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గడప వద్దకు ప్రభుత్వ పాలన

'జగనన్న సురక్ష' ప్రారంభంలో మంత్రి 'కాకాణి'

వెంకటాచలం : గడప వద్దకే ప్రభుత్వ పాలన సాగిస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని ఇసుక పాలెంలో కలెక్టర్ హరి నారాయణ , అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారుల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దకే 11 సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. నెల రోజులపాటు జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.సమర్థవంతమైన వ్యక్తి హరి నారాయణన్ కలెక్టరుగా రావడం ప్రజల అదృష్టమన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో నెల రోజులపాటు జరిగే జగనన్న సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, అవసరమైన సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డి ఎల్ డి ఓ వసుమతి, ఎంపీడీవోలు నగేష్ కుమారి, వెంకటేశ్వర్లు, తాసిల్దార్లు వీర వసంత కుమార్, సుధీర్, లక్ష్మీనారాయణ, కష్ణయ్య మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వెంకట శేషయ్య, ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి ఉన్నారు.

శిశు మరణాల నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో మాతా, శిశుమరణాలు నివారణకు వైద్య ఆరోగ్యసిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ హరి నారాయణన్, వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులతో సమావేశమై గత ఏప్రిల్, మే మాసాల్లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన ఎనిమిది శిశు మరణాలపై సమీక్షించారు. s డిఎంహెచ్ఓ డా. పెంచల య్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.బ్రిజిత, డిఐఓ డాక్టర్ సెలినాకుమారి, ఐసిడిఎస్ పిడి సౌజన్య, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్

మహ్మద్‌లకు 'బిసి -ఇ' సర్టిఫికెట్లు ఇవ్వాలి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : మహమ్మద్ ఇంటి పేరు ఉన్న వారందరికీ బిసి-ఇ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ ఆవాజ్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసింది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను సైతం అందజేశారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 2007 లో ముస్లిములకు ఇచ్చిన బిసి-ఇ జిఓలో లోపాల వలన మహమ్మద్ లకు బిసి ఇ లేదన్నారు. ఈ విషయం పై విఆర్ఓ లకు అవగాహనా లేక ఓసి అని ఇవ్వడం వల్ల బిసి ఇ రిజర్వేషన్లు కోల్పోతున్నారన్నారు. పరిశీలించి బిసి - ఇ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ఆవాజ్ నెల్లూరు రూరల్ అధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, షేక్ ఫయాజ్, షేక్ బాషా, నగర కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్పొరేషన్‌కు జాతీయ స్థాయిలో ప్రశంసలు

నెల్లూరు : కార్పొరేషన్ బృందం జాతీయ స్థాయిలో ప్రశం సలందుకుందని కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గత నెల 28న ఢిల్లీలోని జూనిఫెర్ ఆల్ ఇండియా హ్యాబిట్ సెంటర్ లో "ఈజ్ ఆఫ్ లివింగ్" అనే అంశంపై నేషనల్ వర్క్ షాప్ నిర్వహించిందన్నారు. 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు హజరైయ్యారన్నారు.

'స్పందన' అర్జీలకు పరిష్కారం

నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని స్పందన ఫిర్యాదులను కమిషనర్ వికాస్ మర్మత్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తో కలిసి స్వయముగా శనివారం పరిశీలించారు. స్థానిక కొండాయపాళెం , పొదలకూరు రోడ్డు నందు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సమస్యల పరిష్కా ము కొరకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి : సిపిఎం



ప్రజాశక్తి-ఉలవపాడు : ఇటీవల రాష్ట్ర పభుత్వం వివిధ రూపాల్లో ప్రజలపై వేస్తున్న విద్యుత్ ఛార్జీల భారాలను తగ్గించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ,సిఐటియు ఆధ్వర్యంలో నిరసన జరిగింది. సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జివిబికుమార్ మాట్లాడారు. విద్యుత్ విని యోగదారులపై సర్ ఛార్జీల పేరుతో భారాలను మోపడం సరికాదన్నారు. ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. సిపిఎం ఉలవపాడు మండల నాయకురాలు కొమరగిరి శేషమ్మ ,కత్తి. సుజాత, సిఐటియు కార్యకర్తలు తవరలక్ష్మి శైలజ గోవిందమ్మ, శోభా కుమారి పాల్గొన్నారు.

వెంకట్‌కు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : దేశ వ్యాప్తంగా సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టిన కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామ యువ కుడు వెంకట్ దిగ్విజయంగా 50 రోజులు పూర్తి చేసుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని కలిశారు. కందుకూరు యువకుడు దేశవ్యాప్త సైకిల్ యాత్ర చేయడం గర్వంగా ఉందని వేంకట్‌ను ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి సత్కరించారు.

'యువగళం' పాదయాత్రలో 'ఇంటూరి'



ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు వద్దకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేరింది. శనివారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై లోకేష్‌తో ఇంటూరి చర్చించారు.

క్రికెట్ టోర్నమెంట్‌కు అభిలాష్ ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణానికి చెందిన దామవరపు అభిలాష్ ఏపి క్రికెట్ అసోసియేషన్ వన్డే టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 4వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గుంటూరు జిల్లా పేరిచర్లలో జరిగే టోర్నమెంటులో అభిలాష పాల్గొంటున్నాడని కోచ్ వెంకటాద్రిరెడ్డి తెలిపారు. అభిలాష్ చిన్నప్పటి నుంచి క్రికెట్‌పై మక్కువ పెంచుకుని ఎదగడం విశేషం.

చిన్నారుల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అనాథ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిడబ్ల్యూసి చైర్ పర్సన్ టి. మాధవి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్ లో గల ఇండియా చిల్డ్రన్ హోమ్‌ను తనిఖీ చేశారు. ఆమె హోమ్ నిర్వాహకులు కె. బి. ఇమ్మానుయేల్ కు చిల్డ్రన్ హోమ్ నిర్వహణపై సూచనలు, సలహాలు చేశారు. సిడబ్ల్యూసి సభ్యులు ఎం. నిహారిక, కె. రాజ్యలక్ష్మి, బి. శ్రీనివాసులు, ఐసిఎం సిబ్బంది ఉన్నారు.

ఈకెవైసి పూర్తి చేయాలి

తోటపల్లిగూడూరు : పిఎం కిసాన్ ఇకెవైసి నూరు శాతం పూర్తి కావాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని వరిగొండ బిట్-1 రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశం జరిగింది. మండల వ్యవసాయ అధికారి వి.వి. శిరీషా రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎడిఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఇప్పటి వరకు ఇకెవైసి, పిఎం కిసాన్ 93 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 7 శాతం కూడా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో రూ. 6 వేలు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విఎఎలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

3న కలెక్టరేట్ ఎదుట ధర్నా : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, అధ్యక్షులు బి.పి నరసింహా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

డెంగీ నివారణకు చర్యలు

నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం డెంగ్యూ నివారణా మాసోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

'జగనన్న సురక్ష'లో సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి -పొదలకూరు

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలం బిరదవోలు, దేగపూడి సచివాలయాల్లో శనివారం జిల్లా స్థాయిలో తొలిసారిగా నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. పేదలు చిన్న చిన్న సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి, వారికి ఏం కావాలో తెలుసుకొని వారికి అందించాలనే సదాశయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కలెక్టర్ ఎం హరినారాయణన్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పడ్డాక కులమతాలు, రాజకీయాల కతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.జాయింట్ కలెక్టర్ కూర్మనాద్, పొదలకూరు మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. గోపాల్ రెడ్డి, పి. రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

కందుకూరు : జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం కందుకూరు జనార్ధన కాలనీ ఒకటో సచివాలయంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించి జగనన్న సురక్ష గురించి వివరించారు. సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికా, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, ప్రభుత్వ అధికారులు, జె ఎస్ సి కన్వీనర్ , వైసిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : అర్హులందరికీ లబ్ది చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జగనన్న సచివాలయాల ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. మండలంలోని చిన్న చెరుకూరు, సౌత్ ఆములూరు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎంపిడిఒ కన్నం హేమలత, తహశీల్దార్ హమీద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సురేంద్ర బాబు పాల్గొని మాట్లాడారు. మండలం ఉపాధ్య క్షులు చారుకూరు శ్రీనివాసులు, వైసీపీ నాయకు లు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ సరళమ్మ, మాజీ స ర్పంచ్ ఆకుల మధు ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిచెరువు, అయ్యవారిపల్లె గ్రామ సచివాల యాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది. సర్పంచులు యాళ్ల సుబ్బరాజ్యం, డేగా వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ షేక్ రఫీక్అహ్మద్, తహశీల్దార్ కెవిబిటి సుందరమ్మ, ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో లబ్దిదారులు వివిధ పథకాలకు సంబంధించి చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ఉచితంగా సర్టిఫికెట్లు అందజేశారు. వైసిపి మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి, జెఎసి కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, వైసీపి నాయకులు ఇంటూరి హరిబాబు, ఉపసర్పంచ్ మద్దులూరి కొండలరావు, సచివాలయ కన్వీనర్లు యాళ్ళ శివకుమార్‌రెడ్డి, ప్రగడ శ్రీని వాసులు, మద్దు బ్రహ్మయ్య, గృహసారథులు, వాలంటీర్లు ఉన్నారు.

నెల్లూరు : ప్రజా సమస్యలకు సంతప్తికర స్థాయిలో పరిష్కారం అందించడంతో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "జగనన్న సురక్ష" పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. జగనన్న సురక్ష పథకం అమలుకు నగర పాలక సంస్థ పరిధిలోని కల్లీ కాలనీ, బుజ బుజ నెల్లూరు, బాలాజీ నగర్, దర్గామిట్ట సచివాలయాల పరిధిలోని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేదికలను కమిషనర్ శనివారం సందర్శించారు. ఎంఎల్ఎ పి అనిల్ కుమార్ యాదవ్, విజయా డైరీ చైర్మన్ రంగారెడ్డి ఉన్నారు.



వలేటివారిపాలెంలో...

'కిమ్స్'లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కిమ్స్ వైద్యశాలలో డాక్టర్ బిసి రాయ్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రిలోని కన్సల్టెంట్స్, డ్యూటీ డాక్టర్స్ ,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వి.రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ టి. శివమాల, గైనకాలజిస్టు డాక్టర్ టిజి. లక్ష్మీ దుర్గ హాజరయ్యారు. వివిధ వినోద కార్యక్రమాలను నిర్వహించడంలో డాక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ డాక్టర్లను ఈ సందర్భంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ముఖ్య అతిథులు, ప్రముఖులు డాక్టర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఈ వేడుకలను పండుగ వాతావరణంలా కేక్ కట్ చేసి వినోద భరితంగా జరుపుకొన్నారు.

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో..

జాతీయ డాక్టర్స్ 'డే' సందర్భంగా నారాయణ హాస్పిటల్ నిర్వాహకులు ప్రభుత్వ వైద్యులకు డాక్టర్స్ డే' శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెడికల్ ఎడ్యుకేషన్ ప్రొగ్రామ్ నిర్వహించారు. వైద్యరంగంలో అవలంభిస్తున్న సరికొత్త వైద్య విధానాల గురించి, శస్త్రచికిత్సలలో అవలంభిస్తున్న అధునాతన పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రోగులు చేసినపుడు, ప్రమాదాలు జరిగినపుడు తొలుత సంప్రదించేది ప్రైమరీ , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలోని వైద్యులనేనన్నారు. వారి సూచనలు, సేవలు రోగులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు వి. రవిశంకర్ మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు ఎదురైనపుడు ఎటువంటి ప్రాథమిక వైద్య చికిత్సలు అందించాలన్నారు. ఆర్థోపెడిక్స్ విభాగపు వైద్యులు ఎ. సందీప్, జిల్లా వైద్యాధికారి ఎం. పెంచలయ్య మాట్లాడారు. నారాయణ హాస్పిటల్ యాజమా న్యాన్ని, వైద్యులను జిల్లా వైద్యాధికారి అభినం దించారు. అనంతరం నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం. పెంచలయ్యను శాలువాతో సత్కరించారు.

పిఎంపి ఆధ్వర్యంలో..

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి) ఆధ్వర్యంలో పొగతోట, బందావనంలోని వైద్యులకు సన్మానం నిర్వహించారు. జిల్లా గైనకాలజి వైద్యుల అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పి.యశోధర మాట్లాడారు. జిల్లా పిఎంపి గౌరవ అధ్యక్షులు అను ముల జయప్రకాష్, జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, సి.వీరయ్య, డి.శ్రీని వాసులు, యు రామదాసు, ఎన్.ప్రసాద్ ఉన్నారు.

పొదలకూరు : పట్టణంలోని ఆర్.ఆర్ దంత వైద్యశాలలో ఇండియన్ డెంటల్ సోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతియ వైద్య దినోత్సవాన్ని నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఇండియన్ డెంటల్ అసోషియేషన్ కన్వీనర్ డాక్టర్. ఎన్. నిరంజన్ బాబు పాల్గొని రోగులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు.



కిమ్స్ ఆస్పత్రిలో..



నారాయణలో..

పోలీస్ గస్తీ ముమ్మరం : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : రాత్రి పూట ప్రజల భద్రత, రక్షణకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా పోలీసులు గస్తీ నిర్వహించాలని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి సూచించారు. శనివారం ఎస్‌పి కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం సమస్యలను తెలుసుకోవడానికి పోలీసు డిపార్ట్‌మెంట్‌కు, ప్రజలకు మధ్య వారధిగా మహిళా పోలీసులు వ్యవహరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లాలో పేకాట స్థావరాలపై విస్తతంగా ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్ల మీద ప్రత్యేక దష్టి ఉంచాలన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని ఆర్.ఆర్.పాలెంలోని ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గ్రామానికి చెందిన కిలారి కొండపనాయుడు-శ్రావణి కుమారుడు హన్విత్ జన్మదిన వేడుకలను పాఠశాలల్లో శనివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానో పాధ్యాయులు పూరిమిట్ల మాధవరావు అధ్యక్షత వహించారు. పూర్వ విద్యార్థి కొండపనాయుడు తన కొడుకు పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పలకలు,పెన్నులు, పెన్సిళ్లు,నోట్ పుస్తకాలను అందజేశారు. వీటిని మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్యప్రకాశ్‌రావు విద్యార్థులకు అందజేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాలకు సహకరించడం అభినందనీయమని అన్నారు. కొండపనాయుడు,శ్రావణి దంపతులను దుశ్శాలువతో ఘనంగా సత్కరిం చారు. పాఠశాల చైర్మన్ రమణ,కిలారి మహేష్, ఉపాధ్యాయుడు ఆర్.వెంకటకృష్ణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సామగ్రిని అందిస్తున్న హైస్కూల్ హెచ్.ఎం

'మాలకొండ'లో భక్తుల రద్దీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం శనివారం భక్తులతో రద్దీగా కనిపించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు క్యూలైన్లలో స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. రూ. వంద చెల్లించి ప్రత్యేక దర్శనం నిమిత్తం వెళ్లిన భక్తులకు సైతం పూజలు నిలిపేశారు. ఇంకా భక్తుల నుంచి అష్టోత్తరం పూజలకు రూ. 6650, కుంకుమార్చన రూ. 26,480, తలనీలాలు రూ. 48,200, వాహనపూజలు రూ. 5,920, ప్రత్యేకదర్శనం రూ. 2,43,400, స్థలపురాణం అమ్మకం ద్వారా రూ. 860 వచ్చాయి. ఇంకా రూము అద్దెలు రూ. 30,250, కవర్లు రూ. 6200, లడ్డూ ప్రసాదం అమ్మినందుకు రూ. 1,99,010, అన్నదానంకు రూ. 2,63,933, విరాళాలు రూ. 34,500, ఇతరాలు రూ. పదివేలు వచ్చినట్లు, మొత్తంగా రూ. 8,75,503 లక్షలు భక్తుల నుండి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదాన వసతి కల్పించారు. అన్నదానంకు సంబంధించి సేవకులు ఉచితంగా సర్వీసు చేశారు. జెడ్‌పిటిసి ఇంటూరి భారతి సేవల్లో పాల్గొన్నారు.



సేవలు చేస్తున్న జెడ్‌పిటిసి భారతి

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం పంచాయితీలోని అంబేద్కర్‌నగర్‌లో మూడు రోజుల కిందట పూరిమిట్ల మానస హత్య కేసులో నిందితుడు పూరిమిట్ల శివకృష్ణను అరెస్ట్ చేసినట్టు దర్యాప్తు అధికారి, గుడ్లూరు సిఐ పి.సుబ్బారావు చెప్పారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు. శిరకృష్ణ మద్యం తాగి వచ్చి ఇబ్బంది పెడుతున్నందుకు భార్య మానస అడిగినందుకు భర్త శివకృష్ణ ఆమెను కొట్టి ఉరి వేరి చంపినట్టు ఫిర్యాదు చేశారు. ఆ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు చెప్పారు.దీంతో శివకృష్ణ రిమాండ్ నిమిత్తం కందుకూరు కోర్టులో హాజరు పరిచినట్టు ఆయన తెలిపారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని జలదంకి, బ్రాహ్మణక్రాక గ్రామ పరిధిలో జరుగుతున్న పనులను శనివారం ఉపాధి ఏపీడి గాయత్రీ దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. వేసవికాలం దృష్ట్యా ఉదయం 6 గంటలకు పని మొదలుపెట్టి 10 గంటల లోపు ఇచ్చిన కొలతల ప్రకారం పని పూర్తి చేయాలని కూలీలకు సూచించారు. ప్రతిరోజు రూ.272 వచ్చే విధంగా పని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో క్లస్టర్ టిఎ ఉదయగిరి పి.చెన్నయ్య, బిఎఫ్‌టి రంగారెడ్డి, ఇసి (ఇంజనీరింగ్ కన్సల్టెంట్) ఎస్.శ్రీనివాసులు, టిఎ (టెక్నికల్ అసిస్టెంట్) చిరంజీవి, ఫీల్డ్ అసిస్టెంట్లు జి.జనార్దన్, పి.వేణు, వి.ప్రసన్న, వై.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : కావలిలో బిసి ఐక్య సమితి ఆధ్వర్యంలో శనివారం బిసి డిమాండ్ల పోస్టర్ను ఆవిష్కరించారు. బిసిలకు రావాల్సిన ప్రధానమైన డిమాండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా కావలి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం దగ్గర ఈ పోస్టర్‌ను రాష్ట్ర బిసి నాయకులు రమణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.వెంకటరావు, గండికోట కిష్టయ్య, పెనుగొండయ్య, ఐ.సాయి ప్రసాద్, బిసి నాయకులు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ అమ్మ కర్నాటి.అనూరాధ జయంతి సందర్భంగా శనివారం బుడంగుంట గిరిజన ప్రాంతంలో 100 మంది పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. కావలి పట్టణం ఏరియా హాస్పిటల్ పక్కన ఉన్న శ్రీ అతిథి హోటల్ నిర్వాహకులు అర్వపల్లి నాగరాజు - సుజన దంపతులు బుడంగుంట గిరిజన ప్రాంతంలో ఉన్న పేదలకు దుస్తులు, ఒక నిరుపేద మహిళకు 25కేజీల బియ్యం వితరణ చేశారు. మరో దాత బుడంగుంట ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న గంధం.లక్ష్మి వారి భర్త గంధం వెంకట కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా కావలి పట్టణం కొత్త శివాలయం వెనుక నివసిస్తున్న ఆటో ప్రమాద బాధితుడు శ్రీకర్ 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగ భార్గవి దంపతులు, అర్వపల్లి నాగరాజు - సుజన దంపతులు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని సేవలందించారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి : గణేష్ దత్తసాయిక గురుపౌర్ణమి సందర్భంగా విశేష పూజలు జరుగుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా బి.సి.కాలని సాయిబాబా మందిరంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఉదయం 6 గంటలకు అభిషేకంతో ప్రారంభమై అనంతరం 10 నుంచి 12 గంటల వరకు ఆలయంలో కోలాటం, మధ్యాహ్నం అన్నదానం, 4.30కు ఊరేగింపు జరుగుతుందన్నారు.

ఎపిటీఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి, పేరారెడ్డిపల్లి, కరటంపాడు, బట్టేపాడు, అప్పారావు పాలెం, మురగళ్ల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఎపి టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆదివారం నెల్లూరులోని టౌన్‌హాల్లో నిర్వహించే ఫ్యాప్టో సదస్సుకు ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని కోరారు. ప్రాథమిక విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే 117 జిఒను రద్దు చేయాలని, ముఖ్యమంత్రి హామీనిచ్చిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నూతన డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటీఎఫ్ బాధ్యులు రామసుబ్బారెడ్డి, వెంగయ్య, సిహెచ్ అబ్బిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దయాకర్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాట్ల కొండయ్యకు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే.వెంకటేశ్వర్లు మామ చాట్ల.కొండయ్య ఉత్తర క్రియలకు శనివారం కావలి జనసేన నాయకులు హాజరై, జనసేన తరఫున ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో జిల్లా కార్యదర్శి నన్నం.వెంకటసుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు, పొబ్బ.సాయి విటల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆల్.శ్రీకాంత్, పట్టణ గౌరవ అధ్యక్షులు, బెల్లంకొండ.వెంకటేశ్వర్లు, తోట.శరత్, గుడిపల్లి.వెంకయ్య, ప్రవీణ్, పప్పు, సురేష్, గుంటుపల్లి.కృష్ణయ్య తదితరులున్నారు.

మైనార్టీల సంక్షేమమే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, మైనార్టీలకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా రాష్ట్రంలో మైనారిటీ ఎదుగుదలను ఆకాంక్షిస్తూ వారికి కావాల్సిన అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తున్నారని జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గయాజ్ ఎస్దానీ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెంగళరావునగర్ గ్రామంలోని జామియా మసీదులో హర్ దిల్ మే వైఎస్‌ఆర్ హమ్ సబ్ జగన్ కే సాత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి త్వరలోనే హర్ దిల్ మే వైఎస్‌ఆర్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో మసీదు పెద్దలు సయ్యద్‌అబ్బుల్, షేక్.మహబూబ్ సుభాని, షేక్.కరీముల్లా పాల్గొన్నారు.

సిఐకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబును వైసిపి నాయకులు ఇక్కడి రమణయ్య శాలువాతో ఘనంగా శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విధి నిర్వహణలో అకుంఠిత అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అతి క్లిష్టమైన కేసులను సునాయాసంగా ఛేదిస్తూ జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

రాకేష్ మాస్టర్‌కు టిడిపి నివాళులు

ప్రజాశక్తి-కావలి : ఇటీవల కాలంలో మరణించిన డ్యాన్స్ మాస్టర్ రాకేష్ శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని కావలి రూరల్ మండలంలోని తుమ్మలపెంటలో శనివారం జరుగుతున్న సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రకాశం, నెల్లూరు ఉమ్మడి జిల్లాలలో డ్యాన్స్ మాస్టర్ల విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరితోపాటు కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, ముఖ్య నాయకులు చంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీను బాబు, వాయిల శ్రీనివాసులు, ఆవుల యాకోబు, పుల్లయ్య, వాయిల తిరుపతి, ఆవుల సూరి, మీసాల మల్లి, అప్పడి శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, గ్రామ టిడిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలువురు డాక్టర్లకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్స్ డే సందర్భంగా శనివారం కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలిలోని ప్రముఖ వైద్య నిపుణులు, డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, విశ్రాంత ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ ఆనంద్, మాధవిలతలను, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ సిహెచ్.నళినిపద్మ, డాక్టర్ సి.హెచ్.ప్రసాద్, డాక్టర్ ఎం.రామ స్వామి, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పి.పద్మశ్రీ లను కలిసి, "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పిఎంపి కావలి అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రమణయ్య, గౌరవ అధ్యక్షులు, షేక్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని కొంత మంది డాక్టర్లను కలిశారు. పిఎంపి కావలి డివిజన్ ప్రధాన కార్యదర్శి, షేక్.జీలానీబాషా, సహాధ్యక్షులు ఎం.మాలకొండారెడ్డి, ఒ.మస్తానయ్య వైస్‌ప్రెసిడెంట్ డి.సుబ్రహ్మణ్యం, ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

ఫ్యాప్టో సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కోవూరు : ఫ్యాప్టో జిల్లా విద్యా సదస్సును అధిక సంఖ్యలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఎపి ప్రధానోపాధ్యాయుల సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఫ్యాప్టో నెల్లూరు డిప్యూటీ సెక్రెటరీ జనరల్ చిన్నం చలపతి పిలుపునిచ్చారు. నేడు ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్లో నెల్లూరు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నం చలపతి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయడం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, పాత పెన్షన్ సాధన ప్రధాన అజెండాగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

సహారా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : విద్యాసామాజిక రంగాలలో సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్ అన్నారు. రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం 120 మంది విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహారా ఎగ్జిక్యూటివ్ హెచ్‌ఎం చింతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు వేదవతి, నిర్మల, బ్రహ్మారెడ్డి, వేణు, విజయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు

ప్రజాశక్తి-ఉదయగిరి : సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కుసులాపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలోని నవరత్నాల పథకాలను పార్టీలకతీతంగా అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశం అర్హులై ఉండి పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, గ్రామ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, తహశీల్దార్ వి జగదీష్ బాబు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మల్లికార్జున్, వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి నరసయ్య, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని స్థానిక సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపును శనివారం ఇన్‌ఛార్జి తహశీల్దార్ అశోక్, ఎంపిడిఒ గోపి నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కోసం క్యాంప్‌లో ప్రత్యేకంగా షామియానాలు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపు సదుపాయాలను కల్పించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం సర్వే పొందుపరిచిన సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం జగనన్న ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ శ్రీధర్‌బాబు తెలిపారు. చోడవరం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ, వైసిపి నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ తహశీల్దార్ భరత్ కుమార్, ఆర్‌ఐ గౌస్, ఏఈ రోజమ్మ, సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లంపాడు, చుంచులూరు గ్రామ సచివాలయాల్లో మొదటి విడత జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆనందరావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్ ఖాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి అక్కడే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా సాంకేతిక సమస్యలకు వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలకు ఎటువంటి సర్వీస్ ఛార్జీలు వసూలు చేయకుండా అధికారులు లబ్ధిదారులకు అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయాల్లో నిర్వహిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అల్లంపాడు గ్రామ సచివాలయంలో కులం, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్‌కు సంబంధించి 338 ధ్రువీకరణ పత్రాలు అందించామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ తెలుపగా, చుంచులూరు సచివాలయంలో 418మంది లబ్ధిదారులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తహశీల్దార్ తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, అల్లంపాడు సర్పంచ్ కన్వీనర్ మౌలాలి, చుంచులూరు విష్ణువర్ధన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు సచివాలయ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి వారికి అవసరమైన సర్టిఫికెట్లను అందజేస్తారని తెలిపారు. ప్రజలకు కావాల్సిన 11 రకాల సర్టిఫికెట్లను ఒక్క రూపాయి ఖర్చు కాకుండా అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షులు మేకల సుజాత, సర్పంచ్ అనిత, ఎంపిటిసి సుందర రాజు, కౌన్సిల్ నాయకులు మేకల శీను, మద్దిబోయిన శేఖర్ యాదవ్, నాయబ్ రసూల్, పాపయ్య, తోటపల్లి సాగర్, మాలకొండ రెడ్డి, కర్తం సురేందర్ రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎవిఎ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అర్హులైన ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తహశీల్దార్ సుధీర్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రం స్థానిక సచివాలయం-1లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణ పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అందులో భాగంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని తెలియజేశారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని విశ్వనాథరావుపేట సర్పంచ్ గంధారి మంజుల పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గంధారి శ్రీనివాసులు ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్లు బొంత సుధీర్, నిర్మల్, భారతి, కర్తం సురేందర్ రెడ్డి, మద్దిబోయిన శేఖర్, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, వలంటీర్లు కిషోర్, పెండ్లి శ్రీను, శ్రీవల్లి, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : చిన్న అన్నలూరు గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి రెడ్డి, మండల కన్వీనర్ కట్టా రవీంద్రరెడ్డి, కుదుమలదిన్నెపాడు పిఎసిఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసు రెడ్డి, ఎంపిడిఒ కోలార్, డిప్యూటీ తహశీల్దార్ పాల్గొని లబ్ధిదారులకు అర్హత డాక్యుమెంట్లు అందించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక సచివాలయం బిట్-1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం తహశీల్దార్ ఎవి. రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, డి.ఎల్.డి.ఒ రమణయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. వారి చేతుల మీదుగా పలు రకాల ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాజునిసా బేగం, కార్యదర్శి యస్దాని భాషా, వినాయక్, వైసిపి నాయకులు జిలాని భాషా, షబ్బీర్ భాషా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

అధిక ఛార్జీలు రద్దుచేయాలి

ప్రజాశక్తి-విడవలూరు

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి ప్రజలపై భారాలను మోపేందుకు విద్యుత్ వినియోగదారులపై అధిక భారాలు మోపిందని, పెంచిన అదనపు ఛార్జీలను వెంటనే రద్దుచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విడవలూరు సబ్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పేద కుటుంబాలకు రూ.70 వచ్చే ఇంటికి రూ.450 కరెంటు బిల్లు వస్తుందని విమర్శించారు. అదనపు ఛార్జీల పేరుతో వేలకోట్ల రూపాయలు ప్రజలపై భారం వేశారని తెలిపారు. ఇప్పటికే 7సార్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారన్నారు. స్మార్ట్ మీటర్ల రూపంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమశిల జలాశయంలో చేపలవేట నిషేధం

ప్రజాశక్తి-అనంతసాగరం



మత్స్యకారులతో మాట్లాడుతున్న అధికారులు

సోమశిల జలాశయంలో చేపల వేటను నిషేధిస్తున్నట్లు ఎఫ్‌డిఒ ఎస్.శ్రీనివాసులు మత్స్యకారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలాశయంలో జూలై 1 నుండి రెండు నెలల పాటు నిషేధం అమలులో ఉంటుందన్నారు. చేపలు గుడ్డు దశలో ఉన్నందున మత్స్యకారులు జలాశయంలో అలవి వలలు వేయరాదని సూచించారు. అలాగే మత్స్య శాఖ సొసైటీ పరిధిలో ఉన్న చెరువుల్లో కూడా చేపల వేట నిషేధించినట్లు ఆయన వివరించారు. సోమశిల జలాశయంలో చెరువుల్లో చేపల వేట కొనసాగించిన ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

వైద్యుల నిర్లక్ష్యంపై ఆర్‌డిఒ విచారణ

ప్రజాశక్తి-అల్లూరు : ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం వల్ల మండలంలోని ఎర్రపుగుంట గిరిజన కాలనీ చెందిన చౌటూరు సుందర్(25) శనివారం మరణించడంతో ఈ ఘటనపై కావలి ఆర్‌డిఒ శీనానాయక్ విచారణ చేపట్టారు. పూర్తి వివరాలకు వెళితే బంధువుల సమాచారం మేరకు.. కాయకష్టం చేసుకునే సుందర్ పచ్చ గడ్డి నిమిత్తం 20వ తేదీన పొలాల్లోకి వెళ్లగా పాము కాటుకు గురయ్యాడు. ప్రయివేటు వైద్యశాలకు వెళ్లే స్థోమత లేక హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. కాగా వైద్యుల నిర్లక్ష్యంతో ప్రయివేటు వైద్యశాలకు తీసుకుపోవాలని ఒత్తిడి చేయడంతో అర్థం కాని స్థితిలో గిరిజనులు కొట్టుమిట్టాడారు. తదుపరి చెన్నై అనంతరం నెల్లూరు రామచంద్రారెడ్డి హాస్పిటల్‌కి తీసుకురాగా శనివారం మరణించాడని బోరున విలపించారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ వైద్యులు ఇలా వ్యవహరించడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాముకాటుతో వస్తే కనీసం వైద్యం చేయలేని దుస్థితిలో అల్లూరు ప్రభుత్వ వైద్యశాల ఉందని దుమ్మెత్తి పోశారు. గతంలో ఎన్నో మరణాల సంభవించాయని ఈ విషయాలను అధికారులు బయటకు రానివ్వకుండా గోప్యంగా ఉంచుతూ ప్రజలను మోసగిస్తున్నారని అనేకమంది ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గిరిజనులు జిల్లా కలెక్టర్ ఆశ్రయించగా కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను వివరణ కోరగా పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని తెలియజేశారు.



మేకపాటిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని విరువూరు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శనివారం బ్రాహ్మణపల్లిలోని ఆయన నివాసానికి విరువూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కత్తులపల్లి రామచంద్రారెడ్డి, ముత్యాల రాజమోహన్ రెడ్డి, నారాయణరెడ్డి పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలతో మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే గడపగడప పర్యటన ప్రారంభ కానున్నదని ప్రతి కార్యకర్త నాయకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారన్నారు.

అధిక ఛార్జీల వసూళ్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కావలి నుండి నెల్లూరుకు పల్లె వెలుగు బస్సులను నాన్‌స్టాప్ బస్సుల పేరుతో తిప్పుతూ ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడంపై కావలి ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులుకు సిపిఎం నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సుమారు రెండు నెలల నుండి కావలి బస్‌స్టేషన్ నుండి నెల్లూరుకు కొన్ని పల్లెవెలుగు బస్సులను నాన్‌స్టాప్ పేరుతో నడుపుతూ ప్రయాణికుల నుండి రూ.85 వసూలు చేస్తున్నారని, పల్లె వెలుగు బస్సులకు నెల్లూరు ఛార్జి రూ.70లేనని ఇది చాలా అన్యాయమన్నారు. ఈ బస్సులలో కావలి నుండి నెల్లూరుకు ప్రయాణం చేస్తుంటే బస్సులు కండిషన్ లేక పెద్ద పెద్ద శబ్దాలు, బస్సు ఊగుతూ గమ్యం చేరుతామా.. లేదా.. అనే అనుమానాలు ప్రయాణికులకు కలుగుతున్నాయన్నారు. అంతేకాకుండా సమయం కూడా ఎక్కువ పడుతుందని, ఇలా ఎక్కువ ఛార్జీలు ప్రయాణికుల నుండి వసూలు చేయడం చాలా అన్యాయమన్నారు. ఇలాంటి బస్సులు నడుపుతున్నందున ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా డిపో మేనేజరు మంచి బస్సులు నడపాలని, ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకుండా చూడాలని కోరారు. అలా జరగని పక్షంలో ప్రజలతో కలిసి వచ్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, వై.కృష్ణమోహన్, సిఐటియు నాయకులు టి.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

మన్నవ రవిచంద్ర జన్మదిన వేడుకలు


ప్రజాశక్తి-కావలి : జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర జన్మదినం సందర్భంగా శనివరాం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు



ఆధ్వర్యంలో భారీ కేకును కత్తిరించి, వచ్చిన పార్టీ కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, అందరితో స్నేహశీలిగా కలిసిపోతూ, ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ మన్ననలు పొందుతున్న మన్నవకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఏగూరి చంద్ర శేఖర్, కావేటి కోటయ్య, కుందుర్తి కిరణ్‌కుమార్, శానం హరి, మంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎఐఐఇఎ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆత్మకూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 73వ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.



తొలుత ఎఐఐఇఎ జెండాను ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్.శ్యాం ప్రభాకర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి కె.హజరత్తయ్య హాజరయ్యారు. ఐసిఇయు బ్రాంచ్ కార్యదర్శి ఎవి రమణయ్య యూనియన్ గొప్పతనాన్ని గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఒ రవికుమార్, శివప్రసాద్ టి.రమేష్, షేక్ మన్సూర్, సీనయ్య, రమాదేవి, సౌజన్య, మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆహార ఉత్పత్తులపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని సంఘమిత్ర కార్యాలయంలో పొదుపు సభ్యులకు ఆదాయాభివృద్ధి కార్యక్రమాల కోసం ఆహార ఉత్పత్తులకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్, క్రెడిట్ క్యాంప్‌కు సభ్యులందరూ హాజరయ్యారని, ఆహార ఉత్పత్తులకు సంబంధించి టిఫిన్ సెంటర్లు, ప్రొవిజన్ స్టోర్, మసాలా, కారంపొడి, బేకరీ ఐటమ్ సంబంధించి నిజమైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. యాక్టివిటీ కరెక్ట్‌గా ఉంటే ఇన్‌ఫెక్షన్ చేసి రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎం సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రతి వీవోలో నలుగురు సభ్యుల బ్యాంక్ ఆధార్ కార్డులు ఇచ్చి సిబిల్ వెరిఫికేషన్ చేయించాలని వారి స్థోమతను బట్టి ఉమెన్ ఎంటర్ప్రైజెస్ యూనిట్లు మంజూరు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బి డబ్ల్యు సుధాకర్ రావు, కెనరా బ్యాంకు మేనేజర్ సందీప్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ సుబ్రమణ్యం, సిసిలు బాల గురవయ్య, చెన్నకేశవులు, మరియమ్మ, ఎఫ్‌పిఒ సిసి తిరుపాలు, అకౌంటెంట్, సంఘమిత్ర ఆఫీస్ బేరార్స్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పచ్చిపాల కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు



కోవూరు బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి పచ్చిపాల కుటుంబ సభ్యులు దాతృత్వం ఎన్నటికీ మరువలేనిదని మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు లోని ప్రభుత్వం బాలికోన్నత పాఠశాలపేరును పచ్చిపాల రామనాథమ్మ పేరుగా మార్చడం వల్ల, తొలి కార్యక్రమంకు శనివారం విచ్చేసిన ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి మాట్లాడారు. పచ్చిపాల కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు, స్కూల్ అభివృద్ధికి రూ.10లక్షలు ఇచ్చి, దాత్రుత్వం చాట్టుకొన్న సేవా దృకృధం కలిగిన కుటుంబం పచ్చిపాలకే దక్కిందని కొనియాడారు. అదేవిదంగా కోవూరు లోని ప్రభుత్వ గ్రంథాలయం అభివృద్ధికి కూడా వారి దాత్రుత్వం చాటుకున్నా రన్నారు. ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి తల్లి రామనాధమ్మ పేరును నామకరణం చేశార న్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి బాబు రెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, ఎంఇఒ, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి తదితరులున్నారు.

పాఠశాలలో విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాత బిట్రగుంట ఉన్న జెడ్‌పి పాఠశాలలో చిన్న వయసులోనే గణితంలో అద్వితీయ ప్రతిభా పాటవాలును ప్రదర్శిస్తూ గతేడాది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన చిత్తూరుకు చెందిన చిర్రా అనఘాలక్ష్మిని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకారావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారితల్లి చిర్రా సత్యాదేవి గణితంలో స్పీడ్ మ్యాథ్స్‌లో మెళకువలు విద్యార్థులకు నేర్పించారు. కావలికి చెందిన సువర్ణిక అనే చిన్నారి డీ కోడింగ్‌పై ప్రదర్శన ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్య కమిటీ ఛైర్మన్ రావి శ్రీనయ్య, స్థానిక ఉపాధ్యాయులు మద్దులూరి ప్రసాద్ పాల్గొన్నారు.

మూడు రైల్వే స్టేషన్లు మూసివేత

ప్రజాశక్తి-కొడవలూరు : జిల్లాలో తక్కువ మంది ప్రయాణించే రైల్వే స్టేషన్లను మూసివేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా పరిధిలో అల్లూరు రోడ్డు, శ్రీవెంకటేశ్వర పాలెం, తలమంచి స్టేషన్లను శాశ్వతంగా మూసేశారు. రోజుకు కనీసం 25 మంది ప్రయాణికులు ఈ స్టేషన్ల నుంచి ప్రయాణించడం లేదని గుర్తించి.. ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ స్టేషన్ల పరిధిలో రోజుకు ఒకటి, రెండు టికెట్లు మాత్రమే అమ్ముడు అవుతున్నాయి. రైల్వే అధికారులు అందుకే మూసివేస్తున్నామని తెలిపారు.

అధిక విద్యుత్ బిల్లులపై పెల్లుబికిన ప్రజాగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు

బిజెపి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ చట్టాన్ని అమలు చేయడాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ వైసిపి ప్రభుత్వం ఆ చట్టాన్ని అమలు చేసేందుకు సుముఖత వ్యక్త చేయడంతోపాటు రకరకాల ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోపేందుకు సిద్ధపడింది. ఇదంతా కేవలం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు అప్పు తీసుకొనేందుకు మాత్రమే అని ప్రజలు భావిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం ఈ విద్యుత్ సంస్కరణ చట్టాలను అమలును వ్యతిరేకిస్తున్నాయి. ప్రతిపక్ష హోదాలో వైసిపి ఉన్న సమయంలో, ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లో పెంచే ప్రసక్తే ఉండదని, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు విద్యుత్ ఛార్జీల్లో రాయితీ ప్రకటిస్తామని ఆర్భాటంగా హామీలు చేసింది. అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల కాలంలో ఇప్పటికి ఎనిమిది సార్లు ట్రూ అప్ ఛార్జీలు, ఫిక్సిడ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ డ్యూటీ ఛార్జీలంటూ ప్రజలపై అదనపు భారాలు మోపుతుంది. వైసిపి ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు దశల వారీ నిరసన, ధర్నా కార్యక్రమంలో చేపట్టారు. జిల్లా విద్యుత్ భవన్ ఎదట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కార్పొరేషన్ కార్మికులు తమ సమస్యలు, వైసిపి గత ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని నిరసన ధర్నా కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి చేసిన హామీలు అమలు చేయకపోతే నిరవధిక దీక్షలు, ధర్నాలు చేసేందుకు సైతం సిద్ధమవుతున్నట్లు ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నారు. అదే మార్గంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సైతం వైసిపి నాయకులు గత ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 10, 11 తేదిలల్లో 36 గంటల పాటు నిరవదిక ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదిన డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, అధ్యక్షులు బి.పి నరసింహ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మున్సిపల్, కార్పొరేషన్ బృందానికి జాతీయస్థాయిలో ప్రశంసలందుకుంది. గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గత నెల 28వ తేదీన ఢిల్లీలోని జునిపెర్ ఆల్ ఇండియా హ్యాబిట్ సెంటర్‌లో "ఈజ్ ఆఫ్ లివింగ్" అనే అంశంపై నేషనల్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్కషాపులో 18 రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్‌లు హాజరయ్యారు. నేషనల్ వర్క్ షాప్‌లో రాష్ట్రం నుంచి ఎంపికచేసిన మున్సిపాలిటీల కమిషనర్‌లతో పాటు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ బృందం పాల్గొంది. ఈజ్ ఆఫ్ లివింగ్ అనే అంశంపై అన్ని రాష్ట్రాల మున్సిపల్ కమిషనర్లతో కార్పొరేషన్ స్థాయిలో ప్రజల జీవన తీరు ల్యాండ్ అండ్ ప్రాపర్టీ గురించి జాతీయస్థాయి వర్క్ షాప్‌లో చర్చించారు. సమావేశంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీలు చేపట్టిన కార్యక్రమాలను ఆన్‌లైన్లో అప్లోడ్ చేయటం వంటి అంశాలు ప్రశంసించదగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలేకేష్ బాబు యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్ర జిల్లాకు చేరుకుంది. ఈ నేపథ్యంలో టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తుంది. వైసిపిని అనేక మంది నాయకులు వీడి టిడిపి కండువా కప్పుకుంటున్నారు. వైసిపి నాయకులు నేరుగా పాదయాత్రల్లో పాల్గొని లోకేష్‌బాబుకు సంపూర్ణ మద్దతు నిస్తున్నారు.

వీ క్ష ణం